14న లింగమంతుల స్వామి జాతర బహిరంగ వేలం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నెల్లిబండ గ్రామ లింగమంతుల స్వామి దేవస్థానం జాతర సందర్భంగా ఈనెల 14న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మెన్ యానాల యాదగిరిరెడ్డి తెలిపారు.ఆదివారం అయిన విలేకర్లతో మాట్లాడుతూ జాతరలో టెంకాయలు విక్రయించుకొను హక్కు, పూజ సామాగ్రి, తలనీలాల సేకరించుకొను హక్కు తైబజారు, లడ్డూమిఠాయి ప్రసాదాలు అమ్ముకొను హక్కులకు నెల్లిబండ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో దేవాదాయ, ధర్మదాయ శాఖా పర్యవేక్షణలో వేలందార్ల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని కోరారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నేడు జరగబోయే ఎన్నికల్లో మహిళలు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు, యువకులు, భారత రాజ్యాంగం కల్పించిన ఓటును వృథా చేయకుండా మీఓటును ప్రభావితం చేసే నాయకులకు కాకుండా మన భవిష్యత్‌కు ప్రణాళిక రచించే నాయకులను ఎన్నుకోవాలని బీఆర్ఎస్ యూత్ మండలఅధ్యక్షులు తుమ్మల నాగరాజురెడ్డి తెలిపారు.ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు

- ఓటర్లందరూ నిర్భయంగా, స్వేచ్ఛగా పోలింగ్‌కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలి
- కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన



నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్గొండ పార్లమెంట్ నియోజకర్గానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 2061 పోలింగ్‌కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు.ఆదివారం సాయంత్రం నాటికి పోలింగ్ బృందాలన్ని సంబంధిత పోలింగ్‌కేంద్రాలకు చేరుకుంటాయని ఆమె వెల్లడించారు.ఆదివారం నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఏర్పాటుచేసిన పార్లమెంట్ ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు.అక్కడ పోలింగ్‌సిబ్బంది మెటీరియల్ పంపిణీ, పోలింగ్ కేంద్రాలకు తరలించే ఏర్పాట్లను, సిబ్బందికి భోజన, ఇతర సౌకర్యాలను తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో్‌ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమాల ద్వారా ఓటర్లలో పెద్దఎత్తున అవగాహన చేపట్టామన్నారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాలలో నీడ, తాగునీరు, టాయిలెట్స్ తోపాటు, మెడికల్‌బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సెక్టోరల్ అధికారులతో పాటు, అంబులెన్స్‌లు సైతం ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్‌కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించామని ,జిల్లాలోని ఓటర్లందరూ స్వేచ్ఛగా, నిర్భయంగా పోలింగ్‌కేంద్రాలకు వచ్చి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం నుండి ఎన్నికల ప్రచారం ముగిసినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు 85 ఎఫ్ఎస్‌టీ, ఎస్ ఎస్‌టీ, వీఎస్‌టీ,వీవీటీ బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయని, ఎక్కడ ఎలాంటి సంఘటన జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సి- విజిల్ ద్వారా ఇప్పటివరకు 180 ఫిర్యాదులు రాగా, వాటన్నిటిని కేవలం 55 నిమిషాలలోపే బృందాలు ఆ ప్రదేశాలకు వెళ్లి పరిష్కరించడం జరిగిందని తెలిపారు.పోలింగ్‌కు సర్వం సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఆయన వెంట నల్లగొండ ఆర్డీఓ రవికుమార్, డీఆర్డీఓ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పట్టణ సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న గోదాములో పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకై ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ దాసరిచందన ఆదివారం తనిఖీ చేశారు. ఓట్ల లెక్కింపునకు ఏర్పాటు చేసే టేబుళ్ల బ్యారికేడింగ్, ఏజెంట్లు బ్యారేడింగ్, భద్రత, తదితరాలను పరిశీలించారు.అంతేగాక ఓట్ల లెక్కింపుకు రెండు రోజుల ముందు నుండి కేంద్ర ఎన్నికల సంఘం పరి శీలకులు, రిటర్నింగ్ అధికారితో పాటు, సహాయరిటర్నింగ్ అధికారులు అందరూ అక్కడే బస చేసేందుకు వసతి చూడాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి, నల్లగొండ ఆర్డీఓ రవికుమార్,పంచాయతీ రాజ్ ఈఈ భూమన్న, తదితరులు ఉన్నారు.

ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నకిరేకల్

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్‌లో భాగంగా వాసవి క్లబ్ కపుల్స్ నకిరేకల్ ఆధ్వర్యంలో మాతృదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక షిరిడీ సాయి బాబా కల్యాణ మండపంలో క్లబ్ సభ్యులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు గుండా నరేందర్‌కరుణ, కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్ రాగకవిత, కోశాధికారి బచ్చు శ్రీనివాసులు శ్రీదేవి, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉప్పలవెంకటరమణ, రీజియన్ చైర్మెన్ దేవరశెట్టి సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బొల్లం కృష్ణమూర్తి, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివకోటి ఆంజనేయులు, క్లబ్ సభ్యులు చందా కృష్ణయ్య, గట్టు శ్యాంసుందర్, కూరెళ్ళ శ్రీనివాస్, ఉప్పలవెంకటేశ్వర్లు, గుండా శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎన్నికల పోలింగ్ సామగ్రి పంపిణీ పూర్తి

నవతెలంగాణ-నకిరేకల్

లోక్‌సభ ఎన్నికలపోలింగ్ నిర్వహణ కోసం ఎన్నికల సామగ్రి పంపిణీ పూర్తయ్యింది. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి నియోజకవర్గంలోని 311 పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను, పోలింగ్‌సిబ్బందిని తరలించారు.నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 2,53,785 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,25,451 మంది పురుషులు, 1,28,330 మంది మహిళలు, నలుగురు థర్డ్ జెండర్ ఉన్నారు. 311 పోలింగ్ కేంద్రాల గాను 365 మంది పిఓలు, 365 మంది ఏపీవోలు, 740 మంది ఓపీఓలు, 434 ఈవీఎంలు, 1056 బ్యాలెట్ యూనిట్లు నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 30రూట్లలో తరలించారు. 35 మంది సెక్టార్ అధికారులు ఉన్నారు.అసెంబ్లీ నియోజకవర్గ ఏఆర్‌ఓ, జిల్లా అదనపు కలెక్టర్ పి.పూర్ణచంద్ర ఆధ్వర్యంలో ఎన్నికల సామగ్రి పంపిణీ పూర్తయ్యింది.



పరామర్శ

నవతెలంగాణ-చింతపల్లి

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తండ్రి కనిలాల్ శనివారం మృతి పట్ల చింతపల్లి మండలంలోని పలువురు బీఆర్ఎస్ జిల్లా, రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ అంత్యక్రియలలో ఆదివారం పాల్గొని పరామర్శించారు. పరామర్శించిన వారిలో రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, కేతావత్ భీల్యా నాయక్, పోలేపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు పడకంటి మల్లేష్ గౌడ్, పడకంటి కృష్ణయ్య గౌడ్, మోగుతాల దుర్గయ్యగౌడ్, పడకండి రాజుగౌడ్ చింతపల్లి మండల అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై పరామర్శించారు.

అంతర్జాతీయ మాతృదినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలో ఆదివారం అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అధ్యక్షుడు ఎస్‌విటి, వృద్ధ ఆశ్రమ నిర్వాహకురాలు సంధ్యారెడ్డితో కలిసి కేక్ కట్ చేసి మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పండ్లు పంచి అన్నదానం చేసినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, సందీప్, డాన్స్ మాస్టర్ క్రాంతి, కరాటే మాస్టర్ శ్రీను, సలేశ్వర్ యాదవ్,బాలు, రంజాన్ అలీ, శేఖర్ డ్యాన్స్ మాస్టర్ జగన్, యూట్యూబ్ డైరెక్టర్ ఆర్య, కలెట్లగిరి, అమితేష్, అజయ్ చంద్ర, రవికాంత్, రాహుల్, సాయి, రోహిత్, రఘు, అభిరామ్, అంజి, పవన్, శృతి, గీతిక, అంజలి, గాయత్రి, జయలక్ష్మి, జానకి ,యాదమ్మ ,లక్ష్మమ్మ క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీకి ఏర్పాట్లు సిద్ధం



నవతెలంగాణ-చండూరు

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో నియోజక వర్గం ఎన్నికల అధికారి, కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశానుసారం సోమవారం జరగనున్న ఎన్నికల ప్రక్రియకు విధులు నిర్వహించే సిబ్బందికి ఆదివారం పోలింగ్ సామగ్రి అందజేయడానికి ఏర్పాట్లు చేశారు.ఇందుకోసం అంతా సిద్ధం చేయడానికి శనివారం స్థానిక డాన్‌బోస్కో కళాశాల ప్రాంగణంలో నిర్వహించే పనులను చండూరు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో బరిలో 39 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మునుగోడు నియోజకవర్గం పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య :2,57,557, ఇందులో పురుషుల ఓట్లు 1,28,233,మహిళల ఓట్లు 1,29,321, ఇతరులు ముగ్గురు ఉన్నారు.పోలింగ్ ప్రదేశాలు (లొకేషన్): 207 ం10, పోలింగ్ కేంద్రాలు 317, ఒక పోలింగ్ కేంద్రనికి 1 పీవో, 1 ఏపీ ఓ, 2 ఓపి లు (మొత్తం ఒక కేంద్రానికి 4 అధికారులు), పివో లు 396, ఎపివోలు 396,ఓ పివో.792, సమస్యాత్మక పోలింగ్ గ్రామాలు 32,క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 65,సెక్టార్లు 32 మంది, 32 మంది అధికారులు, ఉన్నట్లు తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ కు ధరఖాస్తూ లు 80 సంవత్సరాలు పై బడిన వారు, వృద్దులు 576 మంది ఉన్నారు.ఏసెన్షియల్ సర్వీస్ హోల్డర్స్(ఫైర్ సిబ్బంది గాని వైద్య ఆరోగ్యశాఖ గాని పోలీస్ శాఖ గాని రైల్వే శాఖ గాని ఎవరైనా కావొచ్చు):5 మొత్తం 581 మంది ఉన్నారు.ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న వృద్ధులు, వికలాంగులు 550 మంది ఉన్నారు.ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు 778 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు.సర్వీస్ ఓటర్లు దేశరక్షణలో విధులు నిర్వహించే ఓటర్లు 51 మందికి గాను 9 మంది ఆన్‌లైన్‌లో ఓటుహక్కును వినియోగించుకున్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 112, మహిళా పోలింగ్‌కేంద్రాలు 05, మోడల్ పోలింగ్ కేంద్రాలు 05,వికలాంగుల పోలింగ్ కేంద్రం 1, యూత్ పోలింగ్ కేంద్రం 01,రూట్లు సంఖ్య 30, రూట్ అధికారులు,30 మంది పోలీస్ సెక్టార్ అధికారులు, 30 మంది రూట్ అధికారులు మొత్తం 60 మంది ఉన్నారు.వెబ్కాస్టింగ్ పోలింగ్ కేంద్రాలు 201, మైక్రో అబ్జర్వర్ సూక్ష్మ పరిశీలకులు 71 ఉన్నారు.

పోలింగ్ కోసం ఐదంచెల భద్రత..

పోలీస్ సిబ్బంది నియోజకవర్గవ్యాప్తంగా 2డీఎస్పీలు, 7సీఐలు, 18ఎస్సైలు,సుమారు 350మంది సిబ్బంది, 700మంది పారామిలటరీ బలగాలు ఉన్నారు.ఈవీఎంలు తీసికెళ్లి రూట్ బస్సులకు జియో ట్యాగింగ్,

చండూర్ మండలం

పోలింగ్ బూత్‌లు...41, మునుగోడు మండలంలో పోలింగ్ బూత్‌లు..44, మర్రిగూడ మండలంలో పోలింగ్ బూత్‌లు..33,నాంపల్లి మండలంలో పోలింగ్ బూత్‌లు..46,గట్టుప్పల్ మండలంలో పోలింగ్ బూత్‌లు...17,చౌటుప్పల్ పోలింగ్ బూత్‌లు 72,సంస్థాన్ నారాయణపురం మండలంలో పోలింగ్ బూతులు 54 ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, ఎలక్షన్ డీటీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కనిలాల్ నాయక్ మృతి బాధాకరం



- ఎమ్మెల్యే బాలు నాయక్

నవతెలంగాణ-దేవరకొండ

బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ నాయక్ మృతి చాల విషాధకరమని ఎమ్మెల్యే నెనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని రత్యా తండాలో ఆయన పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో చేరుకోవాల్సిన చివరి మజిలీ ఎన్నో మధుర జ్ఞాపకాలతో సాగాలని వారికి సూచిస్తూ కుటుంబ సభ్యులలో మనో ధైర్యాన్ని నింపాలన్నారు. ఆయనతో పాటు మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, యంపీపీ జాని యాదవ్, పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జీ యండి. సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ చిత్రియాల జాలె నరసింహ రెడ్డి, సీపీఐ రాష్ట్ర నాయకులు పల్ల నరసింహ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు లక్ష్మమ్మకృష్ణయ్య, పున్న వెంకటేశ్వర్లు, ఎంపిటిసి బిక్కు నాయక్ పాల్గొన్నారు.



కానిలాల్ మృతి బాధాకరం: మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

కనిలాల్ నాయక్ మృతి బాధాకరమని మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం దేవరకొండ మండలం రత్యాతండాలో జరిగిన అంతక్రియలలో పాల్గొని నివాళు లర్పించారు. కనిలాల్ మృత దేహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున జిల్లా అధికారులు అనుమతి ఇవ్వకపోవడం వల్ల మాజీ సీఎం కేసీఆర్ రాలేకపోయాడని, కేసీఆర్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపినట్లు జగదీశ్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం మాజీ సీఎం కేసీఆర్ వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ను మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యేల గువ్వల బాలరాజు, మిర్యాలగూడ, నకిరేకల్లు, నల్లగొండ, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు, చిరుమూర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నోముల భగత్, ప్రముఖులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తండ్రి పాడే మోసాడు.

రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి

- కర్ణ బ్రహ్మానందరెడ్డి



నవతెలంగాణ-నాగార్జునసాగర్


కాంగ్రెస్ నల్గొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని పార్టీలకు అతీతంగా గెలిపించాలని కర్ణ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నలగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో తోచని స్థితిలో ఉన్న బీఆర్ఎస్‌ను వదిలి జానారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి చేయగల దమ్మున్న వ్యక్తి కావడంతో బీఆరెస్‌ను వదిలి రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేసినట్టు తెలిపారు. వ్యక్తిగతంగా కుందూరు కుటుంభమంత మాజీ మంత్రి జానారెడ్డి, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీరారెడ్డి,ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిలు వ్యక్తులను సైతం ఆపదలో ఆదుకునే గుణం కలిగిన వ్యక్తులన్నారు. అందుకే రాజీనామా చేసి రఘువీరుడికి సంపూర్ణ మద్దతు తెలిపినట్టు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ సలహాదారుడు కర్ణ శరత్ రెడ్డి, టిఆర్ఎస్ కు చెందిన ఒకటో వార్డు ఎస్టీ సెల్ అధ్యక్షులు కందేల వెంకటేశ్వర్లు మరియు 3వ వార్డు అధ్యక్షులు ఊర శ్రీనివాస్,యాదవ సంఘం సాగర్ అధ్యక్షులు వెంకటయ్య,టౌన్ కార్యదర్శి కృష్ణయ్య,7వ వార్డు అధ్యక్షులు కొండలు,5వ వార్డు అధ్యక్షులు సిరికొండ మధు, మహిళ అధ్యక్షురాలు మాధవి, కార్యదర్శి విజయ, నిరంజన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

- పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

నేడు జరిగే నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది 264 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రితో ఆదివారం మధ్యాహ్నం నుండి తరలి వెళ్లారు. మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రానికి ఉదయం నుంచే ఎన్నికల పిఓలు, ఏపిఓలు రావడం జరిగింది. వచ్చిన సుమారు 1,250 మిర్యాలగూడ ఏఆర్ఓ, ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు కు జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు. అనంతరం పోలింగ్ కేంద్రాల పిఓలు, ఎపిఓలకు ఇవిఎంలు, వీవీపాట్లు, ఇతర సామాగ్రిని అందజేశారు. వారు సామాగ్రిని పరిశీలించి ఎక్కువ తక్కువ, ఇవిఎంలు పని చేస్తున్నాయా లేదా పరిశీలించి అలాంటి సమస్యలు ఉంటే ఫిర్యాదు చేసే అవకాశం ఇచ్చారు. సామాగ్రి తీసుకున్న పీఓలు, ఎపిల తొలి బస్సుకు ఆర్డీఓ శ్రీనివాసరావు, ఎఎస్పి పి. రమేష్, డిఎస్పి కె.రాజశేఖరరాజు జెండా ఊపి అడవిదేవులపల్లి మండలంలోని సాగనంపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీని రాష్ట్ర



ఎన్నికల సంఘం జనరల్ అబ్జర్వర్ మనోజ్ కుమార్ మానిక్రావు సూర్యవంశి నిశితంగా పరిశీలించారు. పోలింగ్ వెళ్ళే అధికారులు సామాగ్రి పూర్తిగా ఉందా లేదా చూసుకోవాలని కోరారు. ఎన్నికలు సజావుగా నిర్వహించాలని కోరారు. ఆయన వెంట ఆర్డీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్లు ఎస్. హరిబాబు, సురేష్, జవహర్, శ్రీనివాస్ శర్మ, ఎంఈఓ బాలాజీనాయక్, మాస్టర్ ట్రైనర్ బాలు, జి. కోటయ్య యాదవ్‌లున్నారు.

ఎన్నికలకు పటిష్టబందోబస్తు

- ఏఎస్పీ రమేశ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ పార్లమెంట్ నియోకవర్గంలోని మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం పరిధిలో సుమారు 400 మంది పోలీసు అధికారులు సిబ్బందితో ఎన్నికల పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నట్టు నల్లగొండ జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ (డిటీసీ) పి.రమేష్ తెలిపారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో ఎన్నికల సామగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రంలో విధులకు వెళ్ళే పోలీసు అధికారులు, సిబ్బంది సమావేశంలో మార్గనిర్దేశం చేసిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని 264 పోలింగ్ కేంద్రాలకు 8 మంది సిఐలు, 18 మంది ఎస్ఐలు, మిగిలిన ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, 60 మంది అరుణాచల్ ప్రదేశ్ కు చెందిన ఐఆర్బీటి, 30 మంది ఐటీబిపి, 25 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో సాయుధ దళాలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని, నిష్పక్షపాతంగా పని చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతించ వద్దని, 144 సెక్షన్ నిషేధాజ్ఞలు ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. కేంద్రం నుండి జనాలు 100 మీటర్ల దూరంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్, టూటౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు జి సుధాకర్, పి. నాగార్జున, వీరబాబు, ఎస్ఐలు ఉన్నారు.

నవతెలంగాణ
2
సూర్యాపేట
సోమవారం | మే 13, 2024 | www.navatelangana.com

ఓటుహక్కును వినియోగించుకోవాలి

- స్పెషల్ అబ్జర్వర్ మనోజ్ కుమార్ మాణిక్యరావు సూర్యవంశీ

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎలక్షన్ స్పెషల్ అబ్జర్వర్ మనోజ్ కుమార్ మాణిక్యరావు సూర్య వంశీ అన్నారు. ఆదివారం పట్టణంలోని కలెక్టర్ వెం కట్రావుతో కలిసి హుజూర్‌నగర్ రోడ్డులోని ఎస్ఆర్ఎం స్కూల్‌లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్‌స్టేషన్‌ను సందర్శించి మాట్లాడారు. నేడు జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ రాహుల్ హెగ్డే, కమిషనర్ రమాదేవి, పోలీస్, మున్సిపల్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



రాఘవాపురం చేరుకున్న ఎన్నికల సిబ్బంది

నవతెలంగాణ-మోతె

మండలకేంద్రంతో పాటు రాఘవాపురం పలు గ్రామాలకు ఆదివారం ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరిసింగ్ నాయక్,గ్రామ కార్యదర్శి స్వప్న అంగన్వాడీ టీచర్లు సంధ్య, పార్వతి, ఆశావర్కర్లు జానకి,పద్మ మల్టీ పర్పస్ వర్కర్స్ చిట్యాల రవిచంద్ర, తిరుపతయ్య, సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-చిలుకూరు

నేడు పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న పోలింగ్‌కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీవో గిరిబాబు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని పోలింగ్‌కేంద్రాల వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఓటర్ల సౌకర్యార్థం కోసం ఫస్ట్ ఎయిడ్ సెంటర్ తాగునీరు,టాయిలెట్లు అన్ని రకాల సౌకర్యాలతో మండలవ్యాప్తంగా నిర్మాణం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా మదర్స్‌డే

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని నయానగర్ లో బాప్టిస్ట్ చర్చిలో యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో మదర్స్ డేను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్స్‌డే ప్రాముఖ్యతను వివరిస్తూ మాట్లాడారు.తల్లి ప్రేమకు మించిన ప్రేమ ఎక్కడ దొరకదని, తాను చేసిన కష్టంను ద్రవ్యమును దాచిపెట్టి పిల్లలకు కావాల్సిన ఇస్తుందన్నారు. పిల్లల పట్ల బాధ్యత కలిగి ఉంటుందని వివరించారు.అనంతరం వచ్చిన సీనియర్ సిటిజన్స్‌తో అందరూ ఆనందాన్ని పంచుకున్నారు.మదర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు వంటెపాక జానకి ఏసయ్య, జ్యోతి, సీత, సువార్త, అప్పిరెడ్డి,నాగమణి, అరుణ, సునీత పాల్గొన్నారు.



కాపుగల్లు తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-కోదాడరూరల్

బీఆర్ఎస్ కోదాడ మండల అధ్యక్షుడు, కాపుగల్లు తాజా మాజీ సర్పంచ్ కాసాని శ్రీనివాసరావు,ఆయన సతీమణి ఎంపీటీసీ కాసాని ఉమా శనివారం రాత్రి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా పార్టీలో వచ్చిన వారు పాతవారితో కలిసి పనిచేయాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సామినేని ప్రమీల, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్‌రెడ్డి, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 48 ఆదర్శ పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచేందుకు ఆదర్శ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ వెంకట్రావ్ తెలిపారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లో ప్రతి నియోజకవర్గంలో ఐదు ఆదర్శ మహిళ పోలింగ్ కేంద్రాలు , ఒక్క ఆదర్శ వికలాంగుల పోలింగ్‌కేంద్రం, ఒక ఆదర్శ యూత్ పోలింగ్‌కేంద్రం అలాగే ఐదు ఆదర్శ పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.ఈ పోలింగ్‌కేంద్రాలను ఓటర్లు తప్పక వినియోగించుకొని, ఓటింగ్ శాతం పెంచి ఇతర పోలింగ్‌కేంద్రాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు.



హుజూర్‌నగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో పోలింగ్ సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో పోలింగ్ సామగ్రిని పంపిణీ చేశామని, ఎన్నికలు ప్రశాంతంగా సక్రమంగా జరిగే విధంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పోలింగ్ బూత్‌ల సంఖ్య 308 పోలింగ్ లొకేషన్స్ 177 సమస్యాత్మక బూత్‌లు 45గా గుర్తించామన్నారు. మొత్తం రూట్ సర్వే 29సెక్టార్ ఆఫీసర్స్,29 రూటు ఆఫీసర్స్, పోలీస్ రూట్ ఆఫీసర్స్ ను 29 మందిని నియమించామన్నారు.ప్రత్యేకంగా మహిళల కోసం 5, యూత్ మేనేజ్డ్ పోలింగ్‌స్టేషన్ ఒకటి మోడల్ పోలింగ్‌స్టేషన్‌లో 5 డిజేబులిటీ పోలింగ్‌స్టేషన్ ఒకటి ఉన్నాయని తెలిపారు.అదేవిధంగా పోలింగ్‌స్టేషన్ ఆఫీసర్లు 308,50 మందిరిజర్వ్ అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్స్ 308, 50 రిజర్వ్ ఓపీఓ 616, వందమంది రిజర్వు, అదేవిధంగా పోలీస్ సిబ్బంది678 నంది ఎన్నికల విధులు నిర్వహించ నున్నట్టు తెలిపారు.ఈ సమావేశంలో హుజూర్‌నగర్ తహసీల్దార్ నాగార్జున్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాత బీజేపీని ఓడించాలి

- ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-నూతనకల్

మతాన్ని ప్రేరేపిస్తూ మత రాజకీయం చేసే మతోన్మాత బీజేపీని ఓడించి కార్మిక,కర్షక,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ కోరారు.ఆదివారం ఆమె మండలకేంద్రంలో మాట్లాడుతూ దేశంలో లౌకిక, ప్రజాస్వామ్య విధానాలు కొనసాగాలంటే పార్ల మెంట్‌లో ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని పిలుపు నిచ్చారు. పార్టీ పేదల కష్టజీవుల తరపున నీతి, నిజాయితీతో పోరాడుతూ పక్షాన నిలుస్తు ందన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడానికి నాటి నుండి నేటి వరకు పార్టీ ఎన్నో పోరాటాలు చేసిందని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్,బీఆర్ఎస్ లాంటి పార్టీలన్నీ ప్రయివేటీకరణ విధానాన్ని అనుసరిస్తూ కారు చౌకగా బడా కార్పొరేట్లకు అప్పన్నంగా కట్టబెడుతున్నాయన్నారు.ఒకవైపు అంబానీ ఆదానిలకు ప్రభుత్వరంగ సంస్థలు కట్టబడుతూ మతాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని విమర్శించారు.గత ఎన్నికలలో బీజేపీ ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని డీజిల్, పెట్రోల్,వంటగ్యాస్, నిత్యావసర ధరలు విచ్చల విడిగా పెంచి పేదలను ఇబ్బందులను ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ఓడించాలని కోరారు.సుత్తికొడవలి నక్షత్రంగుర్తుపై అమూల్యమైన ఓటేసి జహంగీర్‌ను గెలిపించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నర్సింహారావు, నాయకులు గజ్జల శ్రీనివాసరెడ్డి,



బానాల విజయరెడ్డి,బాలకృష్ణ,బత్తుల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- ఈవీఎం యంత్రాలతో పోలింగ్‌కేంద్రాలకు తరలిన సిబ్బంది
- అదనపు కలెక్టర్ బీఎస్.లత

నవతెలంగాణ-తుంగతుర్తి

భువనగిరి లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తుంగతుర్తి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్. లత తెలిపారు.ఈ మేరకు నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ గోడౌన్‌లో ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల సిబ్బందికి పోలింగ్ విధులలో భాగంగా ఈవీఎం యంత్రాలతో పాటు ఇతర ఎన్నికల సామగ్రి పూర్తిస్థాయిలో అందించామని, దీనిలో భాగంగా వారికి కేటాయించిన గ్రామాల్లో బస్సుల ద్వారా పోలింగ్‌కేంద్రాలకు తరలించామని తెలిపారు..ఈ మేరకు ప్రతి పోలింగ్‌కేంద్రంలో భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు.నియోజకవర్గ పరిధిలో 326 పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయని, ఎన్నికల నిర్వహణ కోసం 383 మంది ప్రెసిడెంట్ ఆఫీసర్లను 383 మంది అసిస్టెంట్ ప్రొసీడింగ్ ఆఫీసర్లను వారికి సహాయకులుగా 1535 పోలీసులు సిబ్బందిని కేటాయించామని తెలిపారు.పోలింగ్ ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటుందన్నారు.భద్రతాచర్యల్లో భాగంగా 700 మంది పోలీస్ సిబ్బందిని నియమించామని తెలిపారు.అన్ని పోలింగ్‌కేంద్రాల్లో ప్రజలు ఓట్లు వేసేందుకు అన్ని రకాల వసతులు కల్పించామని తెలిపారు.నియోజకవర్గ పరిధిలో 70 పోలింగ్‌కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలుగా గుర్తించామన్నారు.మరో 50 అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో



వెబ్‌కాస్టింగ్ నిర్వహణకు ఆదేశాలు ఇవ్వడంతో పాటు మైక్రోఅబ్జర్వర్లను నియమించి ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు.నియోజకవర్గ పరిధిలో రెండు లక్షలా59 వేల 265 ఓటర్లుగా నమోదై ఉన్నారన్నారు.అందులో లక్షా28 వేల 719 పురుష ఓటర్లు కాగా లక్షా 30 వేలా 539మంది స్త్రీ ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. మరో ఏడుగురు ట్రాన్స్ జెండర్స్ ఉన్నారన్నారు. ఓటర్లందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ మేరకు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రియాంక ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఓ ఎన్నికల అధికారి ఎండవేడిమికి తట్టుకోలేక సృహ తప్పి పడిపోయాడు.దీంతో అతనికి వెంటనే అధికారులు ప్రథమచికిత్స చేసి అతనికి ఎన్నికల విధుల నుండి మినహాయించి రిజర్వుల్లో ఉంచామని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, సెక్టోరియల్ అధికారులు, అదనపుసహాయ రిటర్నింగ్ అధికారి రమణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సజావుగా జరగాలి

- సూర్యాపేట డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన
- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావ్
- సాధారణ పరిశీలకులు మనోజ్‌కుమార్ మాణిక్యరావు సూర్యవంశీ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు.ఆదివారం స్థానిక సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ డిట్రిబ్యూషన్ సెంటర్ ను సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మణిక్యరావు సూర్యవంశీ, ఎస్పీ రాహుల్‌హెగ్డేలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన డిట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఆయా పరిధిలో గల పోలింగ్ కేంద్రాలకు రూట్‌ల వారీగా పోలింగ్ సిబ్బంది, ఈవీఎంల సెక్టార్ అధికారి పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తుతో వాహనాలను తరలించామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 112 రూట్లలో 1201 పోలింగ్‌కేంద్రాలకు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 10,000,12 మంది ఓటర్లు ఉన్నారని, 123 సెక్టార్ అధికారులు, 5600 మంది పోలింగ్ అధికారులు అలాగే 173 మంది మైక్రో అబ్జర్వర్లు,వాలంటీర్లు 729 మంది, అంగవైకల్యం ఉన్న వారికై 729 ఆటోలు ఏర్పాటు చేశామని తెలిపారు.229 సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాల్లో లోపల, బయట 458 కెమెరాలను పోలింగ్ పరిశీలన జరుగుతుందని తెలిపారు.1201 పోలింగ్‌కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ జరుగుతుందని అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రంలో ఐదు మంది పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తారని తెలిపారు. అంతకుముందు కోదాడలోని ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సాధారణపరిశీలకులతో కలిసి కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు.నేడు పోలింగ్ ఉదయం 7.00 ల నుండి సాయంత్రం 6.00 వరకు జరిగితుందని ఓటర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన 12 రకాల గుర్తింపు కార్డులు చూపి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.జిల్లాలో ఇప్పటివరకు సి. విజిల్ ద్వారా 69 ఫిర్యాదులకు 53 పరిష్కరించామని, 16 డ్రాప్ అయ్యాయని తెలిపారు.జిల్లాలో అన్ని చెక్‌పోస్టుల ద్వారా నేటి వరకు నగదు రూ.2,92, 07,642 .00 అలాగే బంగారం, వెండి విలువ రూ.1,21,43,767.00 అలాగే ఇతర వస్తువులు1,06,96,801.90 సీజ్ చేశామని, అలాగే సీజ్ చేసిన నగదు రూ.2,32,642.00 అలాగే మొత్తం సీజ్ చేసిన బంగారం, వెండి అలాగే ఇతర వస్తువులు విడుదల చేయడం జరిగిందని నగదు రూ.75 వేలు మాత్రమే బాధితులకు అందచేయవలసి ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్, డీఎస్పీ రవి, తహసీల్దార్లు శ్యామ్‌సుందర్‌రెడ్డి, కృష్ణయ్య మహేందర్‌రెడ్డి, వినోద్‌కుమార్, ఆర్టీసీ జి. ఏకాంబరం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





కోదాడలో పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం

- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ

నవతెలంగాణ-కోదాడరూరల్

నల్లగొండ పార్లమెంట్ ఎన్నికకు సంబంధించి కోదాడ నియోజకవర్గంలో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు ఆదివారం పూర్తి చేశారు. పట్టణంలోని బాలాజీనగర్‌లో గల ప్రభుత్వ గోదాం వద్ద పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలను, ఎన్నికల సామగ్రిని ఆర్డీవో సూర్యనారాయణ పర్యవేక్షణలో పంపిణీ చేశారు.నియోజకవర్గంలో మొత్తం 2,45,187 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,19,172 మంది కాగా మహిళలు 1,25,997 మంది ట్రాన్స్‌జెండర్లు 18 మంది ఉన్నారు.నియోజవర్గంలో మొత్తం 296 పోలింగ్‌బూత్‌లు ఉండగా 1500 మంది పోలింగ్ సిబ్బంది 700 మంది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పోలీసులు విధుల్లో పాల్గొంటున్నారు.కాగా బాలాజీనగర్ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

- ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి

నవతెలంగాణ-మద్దిరాల

ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణరెడ్డి తెలిపారు.మండలంలో 25078 మంది ఓటుహక్కు వినియోగించికోనున్నారని, ఎన్నికలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పూర్తిగా పోలీస్ బందోబస్తు నడుమ జరుగుతాయని తెలిపారు.ప్రజలు తమ ఓటుహక్కును సద్విని యోగం చేసు కోవాలన్నారు. ఎన్నికల సిబ్బంది తమ తమ పోలింగ్‌కేంద్రాలకు చేరుకున్నారని,పోలింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించాలని కోరారు.



కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని తుర్కపల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ రెడ్డి, పలుసం సతీష్, నోముల నరేందర్, సత్యనారాయణ, మాసంపెల్లి శ్రీరాములు, సల్ల మచ్చగిరి, సింగనబోయిన నరసింహ, బెల్లి లింగయ్య, బట్టు సాయి, బట్టు నరేష్, బాదే సురేష్, బట్టు శ్రావణ్, మునగాల నరేష్, మొగిలిపాక యాదయ్య, బట్టు మురళి తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల రిమాండ్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులను గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆలేరు ఎక్సైజ్ కార్యాలయంలో ఆదివారం జిల్లా ట్రాన్స్ఫర్డ్ సీఐ రాధాకిషన్ విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా గంజాయి అమ్మకాలపై నిఘా ఏర్పరిచామన్నారు. గంజాయి నిషేధంలో భాగంగా యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లిలో ముగ్గురు వ్యక్తుల నుండి 84 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ ఎక్సైజ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు కేటాయింపు

- ప్రత్యేక బస్సులు, సిబ్బంది, సామగ్రి ఏర్పాట్లు పూర్తి
- అదనపు బలగాలు రాక
- పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ పరిధిలోని పోలింగ్ బూతులకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను సిబ్బందికి కేటాయించి వారిని ప్రత్యేక వాహనాల్లో ఆదివారం తరలించారు. పోలింగ్ కేంద్రాలకు మొదటి రెండవ మూడవ విడుత ర్యాండమైజేషన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించారు. 25 శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా వివిప్యాట్లు కేటాయించారు. మొత్తం 2141 పోలింగ్ కేంద్రాలకు 8,023 బ్యాలెట్ యూనిట్లు, 2,673 కంట్రోల్ యూనిట్లు, 2,994 వివిప్యాట్లు కేటాయించారు. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 343 పోలింగ్ కేంద్రాలకు 1,287 బ్యాలెట్ యూనిట్లు, 428 కంట్రోల్ యూనిట్లు, 480 వివిప్యాట్లు, మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 317 పోలింగ్ కేంద్రాలకు 1188 బ్యాలెట్ యూనిట్లు, 396 కంట్రోల్ యూనిట్లు, 443 వివిప్యాట్లు, భువనగిరి అసెంబ్లీ సెగ్మెంట్కు



సంబంధించి 257 పోలింగ్ కేంద్రాలకు 963 బ్యాలెట్ యూనిట్లు, 321 కంట్రోల్ యూనిట్లు, 359 వివిప్యాట్లు, నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 311 పోలింగ్ కేంద్రాలకు 1164 బ్యాలెట్ యూనిట్లు, 388 కంట్రోల్ యూనిట్లు, 435 వివిప్యాట్లు, తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి 326 పోలింగే కేంద్రాలకు 1221 బ్యాలెట్ యూనిట్లు, 407 కంట్రోల్ యూనిట్లు, 456 వివిప్యాట్లు, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి 309 పోలింగ్ కేంద్రాలకు 1158 బ్యాలెట్ యూనిట్లు, 386 కంట్రోల్ యూనిట్లు, 432 వివిప్యాట్లు, జనగాం అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి 278 పోలింగ్ కేంద్రాలకు 1042 బ్యాలెట్ యూనిట్లు, 347 కంట్రోల్ యూనిట్లు, 389 వివిప్యాట్లు కేటాయించారు.

స్ట్రాంగ్ రూముల ఏర్పాటు..

ఇబ్రహింపట్నం అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి ఇబ్రహింపట్నం మండలం ఖానాపూర్ గ్రామంలోని గురునానక్ ఇనిస్టిట్యూషన్ టెక్నికల్ క్యాంపస్, మునుగోడు అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి చండూరులోని డాన్ బాస్కో జూనియర్ కాలేజీలో, భువనగిరి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి అరోరా హయ్యర్ ఎడ్యుకేషన్ కాలేజీలో, నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో, తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ గోదాములో, ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి ఆలేరు ఇండోర్ స్టేడియంలో, జనగాం అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి జనగాంలోని సోషల్ వైల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలులో ఈవీఎం స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేశారు.

పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులు



పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులు త్రాగునీరు, లైటింగ్, ఫ్యాన్స్, టాయిలెట్స్, మెడికల్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, వీల్ చైర్స్, సరైన విద్యుత్ ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. వెబ్కాస్టింగ్ లేఅవుట్ ప్రకారం సెట్ చేయాలని, ఓటు గోప్యతను కాపాడాలని, పోలింగ్ కేంద్రంలో గుంపులుగా ఉండకుండా చూడాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ల సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగాలని ఆదేశాలు జారీ చేశారు. ఈవీఎం యంత్రాలను అమర్చే కమిషనింగ్‌పై పూర్తి అవగాహన కల్పించారు. పోలింగ్ రోజు ఉదయం ఐదు గంటల 30 గంటలకు మాక్ పోలింగ్ ప్రారంభించనున్నారు. ఏజెంట్లు సకాలంలో హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేశారు. సిబ్బందికి కేటాయించిన వాహనంలో జిపిఎస్‌లు అమర్చారు. ఈవీఎం యంత్రాలను ఏర్పాటు చేశారు. సాక్ష్యం యాప్ ద్వారా వీల్ చైర్స్, ట్రాన్స్ఫోర్టు తదితర అవసరాలకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగ ఓటర్లకు వసతులు కల్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఆశా, వైద్య సిబ్బంది, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్స్, కనీస మందులు, మెడికల్ సిబ్బంది నియామకం ప్లాన్ ప్రకారం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలలో నీడ కోసం టెంట్స్, త్రాగునీరు కనీస వసతులు కల్పించే విధంగా ఆదేశాలు జారీ చేశారు.

కట్టుదిట్టమైన బందోబస్తు



ఎన్నికల నిబంధనలను అతిక్రమించకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుతో పాటు పలు ప్రాంతాలలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అదనపు బలగాలను తీసుకువచ్చారు. ప్రత్యేక నిఘా విభాగాలను, పెట్రోలింగ్ వాహనాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో మీడియా ఫోటోలు తీయకుండా నిబంధనలు పెట్టారు. పోలింగ్ కేంద్రాల్లో ఫోన్లకు అనుమతి ఇవ్వొద్దని ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు.

2,264 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్స్..

2264 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అదర్ పోలింగ్ ఆఫీసర్స్ మూడవ విడుత ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడినారు. 368 మంది పోలింగ్ సిబ్బంది రిజర్వులో ఉన్నారు. భువనగిరి అరోరా కళాశాల వద్ద సిబ్బందికి సామాగ్రి కేటాయించారు.



అంజయ్య ఆశయసాధన కోసం పనిచేయాలి

- సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చౌటుప్పల్

అమరజీవి రొడ్డ అంజయ్య ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని సీపీఐ(ఎం) కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు తెలిపారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో అంజయ్య ద్వితీయ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య చిత్రపటానికి సీతారాములు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో సీపీఐ(ఎం) బలోపేతానికి అంజయ్య ఎంతో కృషిచేశారన్నారు. పేదలు, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అంజయ్య అనేక పోరాటాలు చేశారని గుర్తుచేశారు. పిలాయిపల్లి కాల్వ సాధన కోసం నిర్వహించిన రిలే నిరాహార దీక్షల్లో అంజయ్య కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఉపాధిహామీ కార్మికులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించారన్నారు. అంజయ్య చిన్ననాటి నుండే ఎర్రజెండాను చేతబూని తుదిశ్వాస విడిచే వరకు ఆ జెండాను వదిలిపెట్టని గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అంజయ్య ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో స్థిరంగా ఉంటారని తెలిపారు. ఎమ్‌డి.పాషా, ఎర్ర ఊషయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లాకమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, నాయకులు గోశిక కరుణాకర్, ఎమ్‌డి.ఖయ్యూమ్, బత్తుల దాసు, బొడ్డు రాజు, భావండ్లపల్లి స్వామి, బోయ యాదయ్య, బండారు విక్రమ్, ఎమ్‌డి.ఖాసీమ్, రామచంద్రారెడ్డి, దాసరి ప్రకాశ్ పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో ఎంపీ ఎన్నికలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్లో పోలింగ్‌కు ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. నల్గొండ, భువనగిరి పార్లమెంట్ స్థానాల్లో ఎన్నికలకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

భువనగిరి పార్లమెంట్ పరిధిలో..

భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో మొత్తం 18,08,585 ఓటర్లు ఉండగా.. అందులో మహిళలు 8,98,416. పురుషులు 9,10,090. ఇతరులు 79 మంది ఉన్నారు. పోటీలో 39 మంది అభ్యర్థులు ఉన్నారు. పోలింగ్ కేంద్రాలు 2,141, పోలింగ్ జరిగే ప్రాంతాలు 1,325, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 852 ఉన్నాయి. బ్యాలెట్ యూనిట్లు 8023, కంట్రోల్ యూనిట్స్ 2673, వీవీ ప్యాట్స్ 2994లను పంపిణీ చేయనున్నారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది, అధికారులు మొత్తం 10,140 మంది విధులు నిర్వహించనున్నారు.

నల్గొండ లోక్‌సభ పరిధిలో ఇలా..

నల్గొండ పార్లమెంటు పరిధిలో మొత్తం 17,25,465 మంది ఓటర్లు ఉన్నారు. నల్గొండ లోక్‌సభలో పురుషుల కంటే మహిళల ఓట్లే అధికంగా ఉన్నాయి. మహిళా ఓటర్లు 8,80,453 మంది ఉండగా.. పురుష ఓటర్లు 8,44,843 మంది ఉన్నారు. నల్గొండ పార్లమెంట్ బరిలో 22 మంది అభ్యర్థులు ఉన్నారు. ఎన్నికల అధికారులు నేడు పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలు పంపిణీ చేయనున్నారు. నల్గొండ పార్లమెంట్‌లో మొత్తం 2061 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. ఎన్నికల నిర్వహణ కోసం 2061 బృందాలను ఏర్పాటు చేశారు. 5150 బ్యాలెట్ యూనిట్లు, 2575 కంట్రోల్ యూనిట్లు, 2883 వీవీ ప్యాట్‌లు పంపిణీ చేయనున్నారు. జిల్లా కంట్రోల్ రూమ్‌ల నుండి సిబ్బంది తరలింపుకు 1925 వాహనాలు సిద్ధం చేశారు. 2435 బృందాలు ఎన్నికల విధుల్లో పాల్గొననున్నాయి.. మరో 374 టీంలు రిజర్వు ఫోర్స్ అందుబాటులో ఉంటాయి.నల్గొండ పార్లమెంట్ పరిధిలో ఏడు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లను ఏర్పాటు చేశారు. ఈవీఎం వాహనాలకు జీపీఆర్ఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశారు. నల్లగొండ ఎన్నికల నిర్వహణలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. 2600 మంది సివిల్ పోలీసులు, 250 మంది శిక్షణ కానిస్టేబుల్స్, ఏడు కంపెనీల కేంద్రబలగాలు(600 మంది) విధులు నిర్వహించునున్నారు.

క్యామ మల్లేశ్ గెలుపు ఖాయం

మోత్కుపల్లి ప్రవీణ్

నవతెలంగాణ-రాజాపేట

భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం లక్షఓట్ల మెజార్టీతో గెలుపు ఖాయమని బీఆర్ఎస్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని పారుపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దని అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా రుణమాఫీ, రైతుబంధు, వంటి పథకాలను తుంగలో తొక్కి పేద ప్రజల నడ్డి విరిచిందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రజల కోసం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, కేసీఆర్ కిట్టు, ఆసరా పెన్షన్లు తదితర అనేక సంక్షేమలు చేపట్టిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని ప్రజలకు గురించి చెప్పారు. మళ్ళీ ప్రజలకు న్యాయం జరగాలంటే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రం ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో ధరలను అదుపు చేయలేక సామాన్యుడి నడ్డివిరిచి పేద ప్రజలపైన భారం మోపిందని వివరించారు రైతు వ్యతిరేక విధానలను అవలంబించి నల్ల చట్టాలు ప్రజలను మోసం చేసిందని, 29 కార్మిక చట్టాలను తుంగలోతొక్కి రైతు వ్యతిరేక కార్యకలాపలకు పాల్పడిందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు ఎడ్ల రామచంద్రారెడ్డి, స్థానిక ఎంపీటీసీ రాపోలు కవితా తిరుపతిరెడ్డి, జూకంటి జానకి రాములు, తాడూరి రవి, దుర్గయ్య మోత్కుపల్లి నవీన్, భూపతి బాలరాజ్, రాస మల్ల మహేందర్, భూపతి కిషన్, భూపతి బాబురావు, భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తిరునక్షత్ర మహోత్సవం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని రఘునాథపురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం పంచమి ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి మంగళ శాసనాలతో ఆలయ అర్చకులు శ్రీ సాయి కిరణ్ చార్యులు జగదాచార్యులు శ్రీ భగవద్ రామానుజచార్య స్వామివారి తిరునక్షేత్రోత్సవం1007వ జయంతి పర్వదినం సందర్భంగా తిరునక్షత్ర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు సాయికిరణ్ చార్యులు ముందుగా విశ్వక్సేన ఆరాధన అనంతరం శ్రీ భగవత్ రామానుజుల పంచలోహ మూర్తికి తిరుమంజన సేవ స్నాపన పంచామృతాలతో వేదమంత్రోచ్ఛనులతో ప్రత్యేక అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నూతన వస్త్రాలతో పూలమాలలతో శ్రీ స్వామివారిని శోభాయ మానంగా అలంకరించి సువర్ణ పుష్పాలతో అష్టోత్తర శతనామార్చనలు, సహస్రనామార్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటరు టర్నవుట్ నివేదికలు సకాలంలో అందించాలి

నవతెలంగాణ-భువనగిరి

సోమవారం పోలింగ్ సందర్భంగా ఓటరు టర్నవుట్ నివేదికలు సకాలంలో అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జండగే అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన అధికారులతో సమావేశమై పోలింగ్ సందర్భంగా పారమ్లెంట్ నియోజక వర్గం సంబంధించి 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన పోలింగ్ సరళి సంబంధించిన రిపోర్టులు, ఓటర్ టర్నవుట్ రిపోర్టులు, ఇవిఎం రీప్లేస్మెంట్ రిపోర్టులు, అబ్జర్వర్ టీమ్ రిపోర్టులను సకాలంలో సేకరించాలన్నారు. ఓటింగ్, పర్సంటేజ్ తదితర వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టరు పి.బెన్ షాలోమ్, నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, సునంద, సాహితి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్లు నాగేశ్వరాచారి, రామారావు పాల్గొన్నారు.

చామలతోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ పట్టణ అధ్యక్షులు బరిగ శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఎన్నికలలో బీర్ల ఐలయ్యను 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ఇప్పుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డిని లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఐల లతా, ఇందిరా పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని లోతుకుంట మూసీ పరివాహక ప్రాంతం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించి వలిగొండకు చెందిన ఉందాడి ఆంజనేయులుకు చెందిన ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై మహేందర్ తెలిపారు.



ఎన్నికలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎం)

నేడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు మండల వ్యాప్తంగా 33 పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి సర్వం సిద్ధం చేసినట్లు మండల ఎన్నికల అధికారి రవికుమార్ చెప్పారు. స్థానిక ఎస్ఐ నాగరాజుతో కలిసి ఆయన మండలంలోని అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగినందుకు అఖిలపక్ష నాయకులు ప్రజలు సహకరించాలని వారు కోరారు పోలింగ్ సందర్భంగా మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉందని ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు. వారి వెంట ఎండిఓ నిరంజన్ వలి ఎంపీ ఓ పద్మావతి పోలీస్ అధికారులు పోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మచ్చలేని మనిషిని పార్లమెంట్‌కు పంపిద్దాం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

భువనగిరి సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి మచ్చలేని మనిషి ఎండి జహంగీర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపిద్దామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ప్రజల కోసం పనిచేస్తూ కార్మిక కర్షక పేదల కోసం ఎన్నో పోరాటాలను ముందుండి నడిపిన మచ్చలేని మనిషి ఎండి జహంగీర్‌ని ఈసారి తప్పక ఓటు వేసి పార్లమెంటు సభ్యునిగా ఎన్నుకోవాలని కోరారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన భువనగిరి ప్రాంతానికి ఇలాంటి వ్యక్తిని పార్లమెంటుకు ఎన్నుకోవడం ఈ ప్రాంతం నుండి చట్టసభలకు ప్రాతినిధ్యం వహించిన మహామహులు రావి నారాయణరెడ్డి, ఆరుట్ల కమలాదేవి, ఏసి రెడ్డి నరసింహారెడ్డి లాంటి అమరులకు నివాళులు అర్పించినట్టు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడ హనుమంతు, బోనగిరిగణేష్, కూరెళ్ళ రవి, మోరిగాడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



పార్టీల ప్రలోభాలకు లోను కావొద్దు

- సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్

నవతెలంగాణ-బీబీనగర్

ప్రలోభాలు పెట్టే పార్టీల నుండి ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని బలపరుచుకునే దిశగా ఓటును వినియోగించాలని సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. ఆదివారం మండలలోని వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించి మాట్లాడారు. ఓటుకు ప్రజల తలరాతలు మార్చే శక్తి ఉందని కావున దానికంత విలువ ఉందని అన్నారు. అవినీతిపరులను ప్రజా వ్యతిరేకులను ఓడించే శక్తి ఓటుకు ఉందని అన్నారు. చాలామంది తానొక్కడినే ఓటు వేయకపోతే ఏమవుతుందిలే అనుకుంటారని, కానీ ఓటు మన హక్కు అన్నారు. కొన్ని దేశాల్లో ఓటు హక్కును వినియోగించుకోకపోతే జరిమానా విధిస్తారని తెలిపారు. కాబట్టి ఏ ఒక్క ఓటు కూడా వృధా కాకుండా ఓటు వేయాలని తెలిపారు. ప్రజలు ఓటును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు ఆయువు పట్టు లాంటిదని దానినీ బలపరుచుకునే దిశగా అందరూ వినియోగించాలని కోరారు. వారి వెంట సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడ్ శోభన్ నాయక్, వంగూరి రాములు, వెంకటేష్, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, బండారు శ్రీరాములు, తంతం వెంకటేష్, ఎస్‌డి ఉమర్ ఉన్నారు.

జహంగీర్ గెలుపు తథ్యం

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు తథ్యమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ ఆదివారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయని బీజేపీ పతనం తప్పదన్నారు. ప్రజా వ్యతిరేక బీజేపీ వ్యతిరేకిద్దాం, శిక్షిద్దాం అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మే 13న జరుగు పార్లమెంట్ ఎన్నికల్లో రైతాంగం బీజేపీని ఓడించేందుకు వ్యతిరేక శక్తులు పనిచేయాలన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఈ పదేండ్ల కాలంలో రైతులు, వ్యవసాయ కూలీలు, దినసరి కూలీలు 4.26 లక్షల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. వీటి నివారణకు కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకోకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకున్నదని ఆరోపించారు. విద్యుత్ సవరణ బిల్లును రైతులతో మాట్లాడకుండా పార్లమెంట్లో పెట్టనని, రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తానని, ఫసల్ భీమా యోజన రైతాంగానికి ఉపయోగపడే విధంగా మారుస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో హామీలను అమలు చేయకపోగా, వ్యవసాయరంగాన్ని కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు పూనుకున్నదని పేర్కొన్నారు.పంటల కొనుగోలు పథకానికి నిధులలో కోత పెట్టిందని, రైతుల ఆత్మహత్యలకు కారణమైన అప్పుల మాఫీకి పూనుకోలేదని, బడా కార్పోరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేశారన్నారు. కనీస మద్దతు ధరల చట్టం ఊసే లేదని 2022 నాటికి బిజెపి ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న హామీని తుంగలో తొక్కిందని తెలియజేశారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం, హక్కు పత్రాలు ఇవ్వకపోగా అటవీ సంరక్షణ చట్టానికి తూట్లు పొడిచారని దుయ్యబట్టారు. 2013 భూ సేకరణ చట్టానికి సవరణలు చేసేందుకు విఫల ప్రయత్నం చేసి చివరికి రాష్ట్రాలకే అధికారాలను కట్టబెట్టింది.



రైతాంగంపై మోపిన అక్రమ కేసులను ఎత్తివేయకపోగా రైతుల పోరాటానికి అండగా నిలబడిన మేధావులు, విలేకర్లపై అక్రమ కేసులు బనాయించారు. సహకార వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు మల్టి స్టేట్ కో-ఆపరేటివ్ వ్యవస్థను తీసుకు వచ్చింది. ఉపాధిహామీ పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజు కూలీ రూ.700 ఇవ్వాలని డిమాండ్ చేస్తుండగా ఈ పది సంవత్సరాల కాలంలో ఏటా నిధులు తగ్గిస్తూ వచ్చారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు పెన్షన్ ఇవ్వాలన్న డిమాండ్ను పట్టించుకోలేదని,రెండవ దశ ప్రారంభమైన రైతాంగ ఉద్యమంపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించారు. రైతాంగానికి ఇచ్చిన హామీలలో వైఫల్యంతోపాటు కార్మికులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థి, యువజన, మహిళా, మైనార్టీ, సామాజిక తరగతులకు ఉన్న హక్కులన్నింటిని హరించి వేసిందన్నారు. అందువల్ల సబ్బండ వర్గాలు కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మే13న జరుగు ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

రోడ్డు ప్రమాద బాధితునికి పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు చెనగాని రాజశేఖర్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటున్నాడు. ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ రాజశేఖర్‌ను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | మే 13. 2024 | www.navatelangana.com

చామల గెలుపు ఖాయం మెజార్టీ పెంచేందుకే కృషి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయమని, మెజార్టీ కోసమే కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో చిట్యాల మండలం ఏపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



సిబ్బందికి భోజనం సరిగా ఏర్పాటు చేయలేదని..

వంట ఏజెన్సీపై ఆగ్రహం

- రిసెప్షన్‌కు వంట ఏజెన్సీని మార్చాలని కలెక్టర్ ఆదేశం
- ఎన్నికల పంపిణీ కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీ

నవతెలంగాణ-దేవరకొండ

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళా కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ సిబ్బంది హాజరు, పోలింగ్ కేంద్రాలకు వెళ్లిపోయిన పోలింగ్ బందాలు, వెళ్లాల్సిన టీములు తదితర అంశాలపై సెక్టోరల్ అధికారుల, జిల్లా అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన బస్సుల కాన్వాయ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. పోలింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ సౌకర్యాలు ఎలా ఉన్నాయని, భోజనం ఎలా ఉందని అడుగగా, భోజనం సరిగా లేదని, సాంబార్ భోజనం మాత్రమే పెట్టారని తెలుపగా భోజనం టెంట్ వద్దకు వెళ్లి భోజనాన్ని రుచి చూశారు. వంట ఏజెన్సీపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే వంట ఏజెన్సీని మార్చాలని ఆదేశించారు. రిసెప్షన్ నాటికి వేరే వారికి భోజనం బాధ్యత అప్పగించాలని, తన అనుమతి లేనిదే భోజనానికి సంబంధించిన బిల్లులు చెల్లించవద్దని సూచించారు. ఎన్నికల అనంతరం రిసెప్షన్ రోజు ఎట్టి పరిస్థితులలో పొరపాట్లు జరగకుండా సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో నీడ కోసం టెంట్, కూలర్లు, తాగునీరు, వైద్య సౌకర్యాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ పీడీ ఇన్‌చార్జి డీటీఓ రాజ్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వర్‌రావు, ఆర్డీఓ శ్రీరాములు, డీఎస్పీ గిరిబాబు, తహసీల్దార్ సంతోష్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ రైల్వేస్టేషన్ లో విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. రైల్వే ఎస్సై పవన్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..ఏపీలో జరగనున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు యువకుడు జనరల్ బోగీలో ప్రయాణిస్తున్నాడు. మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌కు రాగానే ఒక్కసారిగా రైలు నుంచి జారి... ప్లాట్‌పామ్ మధ్యలో ఇరుక్కుపోయాడు. దీంతో రెండు కాళ్లు తెగి తీవ్ర గాయాలపాలవ్వడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. రైల్వే పోలీసులు 108లో క్షతగాత్రున్ని మిర్యాలగూడ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. యువకుడి వివరాలు తెలియరాలేదు.

ఎన్నికలకు సర్వం సిద్ధం.. కేంద్రాలకు చేరిన సామగ్రి

- 2 లక్షలా53 వేలా 470 మంది ఓటర్లు
- నకిరేకల్ నియోజకవర్గంలో 311 పోలింగ్ కేంద్రాలు
- 79 సమస్యాత్మక కేంద్రాలు
- 1800 మంది సిబ్బంది, వెబ్‌కాస్టింగ్ ద్వారా నిఘా
- అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్), నలగొండ టి.పూర్ణచంద్ర

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రస్తుతం జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు నకిరేకల్ నియోజకవర్గంలో 2 లక్షల 53 వేల 470 మంది ఓటర్లు. 311 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసినట్లు నకిరేకల్ సెగ్మెంట్ ఏఆర్ఓ అడిషనల్ కలెక్టర్ (లోకల్‌బాడీస్), నలగొండ టి.పూర్ణచంద్ర పేర్కొన్నారు. ఆదివారం నకరేకల్ నియోజకవర్గ పరిధిలో ఏఆర్ఓ, నకిరేకల్ సెగ్మెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎం మిషన్లతో పాటు ఎన్నికల సంబంధించి సామగ్రిని పంపిణీ చేశారు. ఏఆర్ఓ, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో 305 పోలింగ్ కేంద్రాలు ఉండేవి అని ఓటర్ల సంఖ్య కనుగుణంగా మరో ఆరు కేంద్రాలను పెంచినట్లు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గ వ్యాప్తంగా 311 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎన్నికల నియమావళి పై సెక్టార్ ఆఫీసులకి తగు సూచనలు, విధుల గురించి తెలియపరచి ఎన్నికలు సజావుగా జరిగేటు వారి బాధ్యతల్ని నిర్వహించాలని ఆదేశించారు. వారి విధులు చాలా కీలకమని అందుకని ప్రతిదీ చాలా జాగ్రత్తగా పరిశీలించి వారి విధులను నిర్వహించాలని ఆదేశించారు . ఈవీఎంలపై ఇప్పటికీ పూర్తిస్థాయిలో అవగాహనా సదస్సులు నిర్వహించినట్లు చెప్పారు.

2 లక్షలా 53 వేల 470 మంది ఓటర్లు.

నకిరేకల్ నియోజకవర్గవ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల్లో 2 లక్షలా 53 వేల 470 మంది ఓటర్లు. ఉన్నారు అందులో పురుష ఓటర్లు లక్షా 25 వేలా 310 మంది . మహిళా ఓటర్లు 1,28 వేలా 156. ఇతరులు నలుగురు.

79 సమస్యాత్మక కేంద్రాలు..



నకిరేకల్ నియోజకవర్గంలో 2 లక్షలా 53 వేలా470 మంది ఓటర్లుగాను 311 పోలింగ్ కేంద్రాలలో 79 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామని నకిరేకల్ సెగ్మెంట్ ఏఆర్ఓ టి.పూర్ణచంద్ర అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్), నలగొండ పేర్కొన్నారు.

1800 మంది సిబ్బంది.. వెబ్ కాస్టింగ్ ద్వారా నిఘా..

పార్లమెంట్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు 311 పోలింగ్‌కేంద్రాల్లో 1800 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్టు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి పోలింగ్‌బూత్‌లో వెబ్ కాస్టింగ్ ద్వారా నిఘా. ఉండడంతోపాటు నియోజకవర్గం వ్యాప్తంగా పోలింగ్‌కేంద్రాల వద్ద 1500 మంది పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించనున్నారు.





కోదాడలో...



కోదాడలో...



కోదాడలో...

ఎంపీ ఎన్నికల ఏర్పాట్ల దృశ్యమాలిక



తుంగతుర్తిలో...



తుంగతుర్తిలో...



సూర్యాపేటలో...



సూర్యాపేటలో..

నవతెలంగాణ
నలుగు తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | మే 13, 2024 | www.navatelangana.com

దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తిరుమలగిరి



మున్సిపల్ పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు కేసిడి దేవిరెడ్డి సంతాపసభకు ఆదివారం ఎమ్మెల్యే మందుల సామేలు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ మండల అధ్యక్షులు వై.నరేష్, మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు,జిల్లా నాయకులు సుంకరిజనార్దన్, పేరాల వీరేష్, మందుల సూర్య కిరణ్, ధరావత్ జుమీలాల్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు పూర్తి చేశామని తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.ఆదివారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు.మండలంలో మొత్తంగా ఎన్నికలలో ఓటు వేసే ఓటర్లు పురుషులు 14280 ఉండగా, స్త్రీలు 14302 ఓట్లు ఉన్నాయని మొత్తం 28582 మంది ఓటర్లు ఉఆన్నరు. ఎన్నికలలో ఓట్లు వేయడానికి 35 పోలింగ్‌కేంద్రాలను నాలుగు సెక్టార్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రాలలో నిఘానేత్రాలను ఏర్పాటు చేసినట్లు సమస్యాత్మక ప్రదేశాలలో, గ్రామాలలో పోలింగ్ కేంద్రాలలోనే కాకుండా బయటి ప్రాంతంలో కూడా నిఘా ర్పాటు చేసి ఎన్నికలను పగడ్బందీగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాటు చేశామని తెలిపారు.కాగా ఆదివారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది చేరుకొని అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

భువనగిరి మహిళా ఓటర్లు కాంగ్రెస్, సీపీఐ(ఎం) వైపే !

- పురుషుల కంటే మహిళలే అధికం
- ప్రభావం చూపనున్న ఉచిత బస్సు, సబ్సిడీ కరెంట్ బిల్, సబ్సిడీ గ్యాస్
- నితావసర వస్తువులుపై జీఎస్టీ.. మోడీపై కోపం
- ఎండలతో తగ్గనున్న పోలింగ్ శాతం
- బీటెక్ పూర్తయినా ఉద్యోగాలు రాని విద్యార్థినులు



నవతెలంగాణ-ఆలేరు

నేడు జరగనున్న ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ పరిధిలో 18,04,930 మంది ఓటర్లు ఏడు నియోజకవర్గాల పరిధిలో ఓటు కలిగి ఉన్నారు. ఇందులో స్త్రీలు 9,08,632 ఓటర్లు కాగా 8,96,219 పురుష ఓటర్లు 79 ఓటర్లు ఇతరులు ఉన్నారు. స్త్రీలు 12,413 ఓట్లు ఎక్కువగా ఉన్నాయి.

గెలుపోటములపై మహిళల ప్రభావం..

భువనగిరి పార్లమెంట్ పరిధిలోని మహిళలు గెలుపు ఓటములను ప్రభావితం చేయడంలో కీలకము కానున్నారు పురుషులు కంటే స్త్రీలు ఎక్కువగా ఉండటంతో పాటు కాంగ్రెస్ పార్టీ ఇటీవల ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, జీరో కరెంట్ బిల్, సబ్సిడీ గ్యాస్ లాంటి పథకాల పట్ల మహిళలు ఆకర్షితులైన వైనం కనబడుతుంది. కుటుంబంలో స్త్రీ బాధ్యత ఎక్కువగా ఉంటుంది కాబట్టి కుటుంబ ఖర్చులు కరెంట్ బిల్.. ఉచిత ప్రయాణం.. గ్యాస్ ఖర్చులు తగ్గడంతో మహిళలు కాంగ్రెస్ పైకి చూస్తున్నట్లుగా కనిపిస్తోంది.

50 నుండి 60 శాతం కాంగ్రెస్, సీపీఐ(ఎం)ల వైపే మహిళలు

మొత్తం ఓటర్లలో 908632 స్త్రీ ఓటర్ల 50 నుండి 60 శాతం అనగా ఎండలు దంచి కొడు తున్నందున 70 శాతం వరకు పోలింగ్ అయ్యే అవకాశం ఉందని ఒక అంచనా ఇందులో 50నుండి 60 శాతం మహిళ ఓట్లలో సగటున 55శాతం తీసుకున్నా 454316 ఓట్లు కాంగ్రెస్ సీపీఐ(ఎం)లకు వేసీ అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

నిత్యావసర సరుకులపై జీఎస్టీతో మోడీపై కోపం

గత పదేండ్లలో మోడీ పరిపాలనకు వచ్చాక నిత్యవసర సరుకుల ధరలు 50శాతం నుండి 70 శాతం మేర పెరిగాయి. పాలు పెరుగు లాంటి చంటి పిల్లలు వాడే వస్తువులపై కూడా జీఎస్టీ వేయడం మోడీపై మహిళల ఆగ్రహంతో ఉన్నారు. నోట్ల రద్దు తర్వాత అనేక చిన్న పరిశ్రమలు మూతపడి పురుషులతో పాటు మహిళలు ఉపాధి కోల్పోయారు దినసరి కూలీలుగా వ్యవసాయ పనులకు పోదామన్న వరి కోతలకు యాంత్రీకరణ వచ్చి పనులు తగ్గాయి ఉపాధి హామీ పనులలో కూడా యాంత్రీకరణకు 50 శాతం అనుమతి మోడీ ప్రభుత్వం ఇవ్వడంతో ఆ పనులు కూడా కరువాయి కేసీఆర్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్టుగా మున్సిపాలిటీలను ఏర్పాటు చేయడంతో కూడా మున్సిపాలిటీ పరిధిలోని ఉపాధి పనులకు అవకాశం లేకుండా పోయింది. మహిళలు కేంద్ర ప్రభుత్వం మరోసారి వస్తే తమ బతుకులు బారమైతాయని ఆలోచిస్తున్నట్లు కనిపిస్తుంది.

తీవ్ర ఎండలతో తగ్గనున్న పోలింగ్ శాతం..

మే చివరి తేదీలలో నమోదు కావలసిన గరిష్ట ఉష్ణోగ్రతలు ప్రస్తుతం నామోదు కావడంతో 43 నుండి 44 డిగ్రీల ఉష్ణోగ్రతతో ఓటింగ్ శాతం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. ఉపాధి కోసం హైదరాబాదుకు వెళ్లి అక్కడ కిరాయిల్లో ఉంటున్న వారు ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. 60 ఏండ్లు దాటిన వృద్ధులకు ఇంటి వద్ద పోలింగ్ కొంత మేర ఉపయోగపడింది అయినప్పటికీ 40 నుండి 60 ఏళ్ల వరకు ఉన్న వయజనులు పోలింగ్ స్టేషన్కు వచ్చేది రానిది సందేహంగానే ఉంది ఈ పరిస్థితుల్లో గత అసెంబ్లీలో 90 రెండున్నర శాతం మేర పోలింగ్ నమోదైనప్పటికీ నేడు 70 నుండి 75% పోలింగ్ అయ్యే అవకాశం ఉందని ప్రజల మాటలను బట్టి తెలుస్తుంది.

నిరుద్యోగ యువతులు కేంద్ర ప్రభుత్వంపై కోపంగా ఉన్నారు

ఇంటర్ అయిపోయిన విద్యార్థులు బీటెక్ నాలుగు సంవత్సరాల కలిపి నాలుగు లక్షల నుండి 10 లక్షల వరకు ఖర్చు చేసిన ఉద్యోగ అవకాశాలు రాకపోవడంతో కేంద్ర ప్రభుత్వంపై కోపంగా ఉన్నారు స్కిల్ ఇండియా మేకింగ్ ఇండియా స్టార్ట్ అప్ ఇండియా నినాదాల వరకే కానీ ఆచరణలో తమ వద్దకు ఎలాంటి అవకాశాలు రాలేదని యువతులు మోడీ ప్రభుత్వం పై కోపంగా ఉన్నారు ఇటీవల కాంగ్రెస్ పార్టీ బిజెపి ప్రభుత్వం వస్తే రిజర్వేషన్ కూడా రద్దు చేస్తారని ప్రచారం చేయడంతో బిజెపి పట్ల పూర్తి వ్యతిరేకత తో ఉన్నారు బిజెపి బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని గత ఎన్నికల్లో నమ్మబట్టే బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయింది ప్రస్తుతం కూడా బీఆర్ఎస్ బిజెపి ఒక్కటే అని రేపు పార్లమెంట్ ఎన్నికల్లో మోడీకి ఒక సీటు తక్కువైనా ఒక సీటు బీఆర్ఎస్ పార్టీ పొరపాటున గెలిచిన మోడీకే మద్దతు ఇస్తారని కవిత బెయిలు కోరకైనా అని మహిళలు అనుకుంటున్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ వైపు మహిళా కార్మికుల మొగ్గు..

మచ్చలేని నాయకుడిగా సీపీఐ(ఎం) తరఫున పోటీ చేస్తున్న ఎండి జహంగీర్ వైపు మహిళలు మధ్యాహ్న భోజన కార్మికులు, ఉపాధి కార్మికులు, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, నిరుద్యోగ యువతులు మొగ్గుచూపి ఓటు వేసే అవకాశం ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి వైపు కూడా మెజార్టీ మహిళలు ఓటేసే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. సోషల్ మీడియాలో బీజేపీ గెలుస్తుందంటూ చేస్తున్న ప్రచారం ఉత్తదేనని, ప్రజల్లో అలాంటి వాతావరణమే లేదని తెలుస్తోంది. బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ఇబ్రహీంపట్నం మేరకే ప్రచారం చేశారు. బూత్‌ల వారీగా పూర్తి నెట్వర్క్ బీఆర్ఎస్‌కు ఉన్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో క్యామ మల్లేష్ పట్టించుకోకపోవడంతో నిరాశతో ఉన్నారు.

పోలింగ్‌ను కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించాలి

- పవర్ మేనేజ్‌మెంట్, మాక్‌పోలింగ్, వెబ్ కాస్టింగ్ అంశాలపై దృష్టి సారించాలి
- ఈవీఎంల భద్రత కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సవ్యంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి అధికారులు అందరూ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల దాసరి చందన ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా నేటి పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను వివిధ రకాల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందాలన్నీ కంట్రోల్ రూమ్ నుండి ఎప్పటికప్పుడు పరివేక్షించాలని అన్నారు.వారికి కేటాయించిన విధులను ఏలాంటి నిర్లక్ష్యం లేకుండా నిర్వహించాలని, ముఖ్యంగా మాన్ పవర్ మేనేజ్మెంట్, మాక్ ఫోలింగ్, వెబ్ కాస్టింగ్ తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఈవీఎంల భద్రత కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు .ప్రతి రెండు గంటలకు ఒక సారి ఇచ్చే పోలింగ్ శాతం వివరాలు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా,సెక్టార్ల వారిగా సేకరించి కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ శాతాన్ని తయారు చేయాల్సిందిగా ఆదేశించారు. సెక్టోరల్ అధికారుల నంబర్లతో పాటు, ప్రతి పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న విషయాన్ని వెబ్ కాస్టింగ్ ద్వారా గమనించాలని అన్నారు. నేడు సాయంత్రం 6 గంటల నుండి అన్ని రూట్లు ట్రాక్ చేయాలని, పోలైన ఈవీఎంలన్నీ అనిశెట్టి దుప్పలపల్లి లోని స్ట్రాంగ్ రూమ్ కి వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అలాగే ఆశ, అంగన్వాడీల సహకారాన్ని తీసుకోవాలని,క్యూ ల నిర్వహణ వంటి అంశాలలో పోలీసులకు సహకరించి విధంగా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఎన్నికల పోలింగ్ ముగిసే వరకు ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, రాత్రి మొత్తం తిరగాలని అన్నారు. వర్షం వచ్చిన పోలింగ్ కేంద్రాలలో ఇబ్బంది లేకుండా తీర్చిదిద్దాలని, స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైనంత మంది హమాలీలను ముందే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు
- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

సోమవారం లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవడమైనది ఎస్పీ చందనా దీప్తి అన్నారు.ఆదివారం నల్లగొండ పట్టణకేంద్రంలోని ఎన్జీ కళాశాల ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పారామిలటరీ బలగాలకు అవగాహనా కార్యక్రమం (బ్రీఫింగ్ సెషన్)ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతం వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి మరియు సిబ్బంది కృషి చేయాలన్నారు.విధి నిర్వహణలో ఉన్న ఎన్నికల సిబ్బందికి సమన్వయంతో జిల్లా పోలీస్ సిబ్బంది పనిచేయా లన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఉండేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సరిచూసుకోవాలని, ఓటర్లు క్యూలైన్లు పాటించే విధంగా, పోలింగ్ కేంద్రాల్లోకి ఎలాంటి మండే పదార్థాలు ఇతర రసాయనాలు తీసుకెళ్ళకుండ జాగ్రత్తగా తనిఖీ చేయాలని, 100 మీటర్ల పరిధిలోకి ఎవ్వరూ రాకుండా చూడాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలని తెలిపారు.చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే వారు, ప్రధానంగా సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలు గల గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని,పలుజాగ్రత్తలు సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే డబ్బు,మద్యం పైన నిఘా పెట్టాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని,ఎవరైనా ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడినట్టయితే వెంటనే సంబంధిత పైఅధికారులకు తెలపాలన్నారు.ఓటర్లకు భరోసా కలిగించే విధంగా ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలని పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి తెలిపారు.రేపు ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగే ఎన్నికల బందోబస్తులో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. డిస్ట్రిబ్యుషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలించి, పోలింగ్ పూర్తయ్యాక సాయంత్రం ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించే వరకు జాగ్రత్తగా ఉండాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాల వదిలి వెళ్లరాదని తెలిపారు.క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని, పోలింగ్ రోజున ఏవైనా సంఘటనలు జరిగితే వెంటనే పోలింగ్ అధికారికి తెలియజేయాలని తెలిపారు.పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అందరూ కృషి చేయాలని వారు తెలిపారు.

శాంతిభద్రతల విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తప్పవు

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్అమలులో ఉన్నందున గుంపులుగుంపులుగా ఐదుగురు కంటే ఎక్కువ తిరగరాదన్నారు.ఓటర్లను ప్రలోబ పెట్టే డబ్బు,మద్యం ఇతర సంబంధిత వస్తువులు ఎవరైనా పంచితే వెంటనే సి.విజిల్ యాప్ లో అప్ లోడ్ చేయుట కానీ, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సజావుగా జరగాలి

- సూర్యాపేట డిస్ట్రిబ్యూషన్ సెంటర్

రూట్ వారీగా వెళ్లే వాహనాల పరిశీలన

నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. ఆదివారం స్థానిక సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ డిట్రిబ్యూషన్ సెంటర్‌ను సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మణిక్యరావు సూర్యవంశీ, ఎస్పీ రాహుల్‌హెగే లతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన డిట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఆయా పరిధిలో గల పోలింగ్‌కేంద్రాలకు రూట్ ల వారీగా పోలింగ్ సిబ్బంది, ఈవీఎంల సెక్టార్ అధికారి పర్యవేక్షణ లో పోలీస్ బందోబస్తుతో వాహనాలను తరలించామని తెలిపారు. అదేవిదంగా జిల్లాలో ఏర్పాటు చేసిన 112 రూట్లలో 1201 పోలింగ్‌కేంద్రాలకు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 10,000,12 మంది ఓటర్లు ఉన్నారని, 123 సెక్టార్ అధికారులు, 5600 మంది పోలింగ్ అధికారులు అలాగే 173 మంది మైక్రో అబ్జర్వర్లు,వాలంటరీలు 729 మంది, అంగవైకల్యం ఉన్న వారికై 729 ఆటోలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. 229 సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాల్లో లోపల, బయట 458 కెమెరాలను పోలింగ్ పరిశీలన జరుగుతుందని తెలిపారు.1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ జరుగుతుందని అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రంలో ఐదు మంది పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తారని చెప్పారు.అంతకుముందు కోదాడలోని ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సాధారణ పరిశీలకులతో కలిసి కేంద్రాన్ని ఆయన పరిశీలించి ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు.సోమవారం పోలింగ్ ఉదయం 7.00 నుండి సాయంత్రం 6.00 వరకు జరుగుతుందన్నారు. ఓటర్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన 12 రకాల గుర్తింపు కార్డులు చూపి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించు కోవాలని కోరారు.జిల్లాలో ఇప్పటివరకు సి. విజిల్ ద్వారా 69 ఫిర్యాదులకు 53 పరిష్కరించామని, 16 డ్రాప్ అయ్యాయని తెలిపారు. జిల్లాలో అన్ని చెక్‌పోస్టుల ద్వారా నేటి వరకు నగదు రూ.2,92, 07,642 .00 అలాగే బంగారం, వెండి విలువ రూ.1,21,43,767.00 అలాగే ఇతర వస్తువులు 1,06,96,801.90 సీజ్ చేశామని పేర్కొన్నారు.అలాగే సీజ్ చేసిన నగదు రూ.2,32,642.00 అలాగే మొత్తం సీజ్ చేసిన బంగారం, వెండి అలాగే ఇతర వస్తువులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. నగదు రూ. 75 వేలు మాత్రమే బాధితులకు అందచేయవలసి ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ వేణుమాధవ్, డీఎస్పీ రవి, తహసీల్దార్లు శ్యామ్‌సుందర్‌రెడ్డి, కృష్ణయ్య, మహేందర్‌రెడ్డి,వినోద్ కుమార్,ఆర్టీసీ జి.ఏకాంబరం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్‌కు సర్వం సిద్ధం

- ఓటుహక్కు వినియోగించుకొనున్న 2, 57,557 మంది
- పోలింగ్ కేంద్రాలవద్ద పటిష్ట భద్రత
- సహాయ ఎన్నికల అధికారి సుబ్రహ్మణ్యం

నవతెలంగాణ-చండూరు

నేడు జరిగే పార్లమెంట్ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సహాయ ఎన్నికల అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం డాన్‌బోస్కో కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం నుండి అధికారులు వారికి కేటాయించిన పోలింగ్‌కేంద్రాలకు చేరుకున్నారు.మునుగోడు నియోజకవర్గంలో 2,57,557 మంది ఓటర్లు ఉండగా అందులో 1,28,233 మంది,మహిళలు 1,29,321 ఇతరులు 3 ఈ ఎన్నికలో ఓటుహక్కు వినియోగించుకోనునన్నట్టు తెలిపారు.ఇందుకుగాను నియోజకవర్గంలో 317 పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఒక్కో పోలింగ్‌కేంద్రంలో పీఓ,ఏపీఓ ,ఇద్దరు ఓపీఓల చొప్పున నలుగురు అధికారులు పనిచేయనున్నారు.నియోజకవర్గంలో మొత్తం 32 రూట్లు ఏర్పాటు చేసి 32 మంది రూట్ అధికారులను నియమించారు.ఈ ఎన్నికల కోసం 396 మంది పిఓలు,396 మంది ఏపీఓలు, ఓపీఓలు 792 మంది పనిచేయనున్నారు.నియోజకవర్గంలో 32 సమస్యాత్మక గ్రామాలలో 65 పోలింగ్‌కేంద్రాలను గుర్తించి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత కల్పించారు.ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను ఇద్దరు డీఎస్పీలు,నలుగురు సీఐలు, 20మంది ఎస్ఐలు, సుమారు 600 మంది పోలీస్‌సిబ్బంది,200 మంది పారా మిలటరీ బలగాలతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు.

శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ హుండీ లెక్కింపు ఆదివారం నిర్వహించారు. ఆలే ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. 22,876 రూపాయలు, వెండి వస్తువులు భక్తులు కానుకల రూపంలో మొక్కులు చెల్లించుకొని హుండీలో వేసినట్లు నిర్వాహకులు చెప్పారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్రారెడ్డి, బిర్రు సుదర్శన్, నమిల బాలకిషన్‌లు హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయం తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అంతకుముందు ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గోత్రనామార్చనలతో అష్టోత్తర పూజలు నిర్వహించారు. ఆశీర్వచనం చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. హుండీ ద్వారా వచ్చిన డబ్బులను ఆలయ అభివృద్ధి కోసం, అవసరమైన పూజా సామాగ్రి కొనుగోలుకు వెచ్చించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు. మొక్కలు చెల్లించుకునేందుకు భక్తులు హుండీ లో కానుకలు అధికంగా నగదు రూపంలో సమర్పించుకోవడం సంతోషంగా ఉందని, ఆలయ మహిమతో రోజురోజుకు భక్తుల సంఖ్య పెరిగిపోతుందని చెప్పారు. భక్తుల సహాయ సహకారంతో మరిన్ని ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు.



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మామ మృతి

పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-ఆలేరు

భువనగిరి పార్లమెంట్ పరిధిలోని చందుపట్ల గ్రామానికి చెందిన రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మామ (భార్య తండ్రి) సుబ్బురి సత్తయ్య(70) అనారోగ్యంతో శనివారం రాత్రి హైదరాబాదులోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో మృతి చెందారు. ఆదివారం జరిగిన అంత్యక్రియల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ హాజరై బీర్ల దంపతులు, అనిత, ఐలయ్యలను పరామర్శించారు. అంత్యక్రియల సందర్భంగా ఆలేరు నియోజకవర్గంతో పాటు భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అభిమానులు బంధువులు స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మృతుడు సత్తయ్యకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. చిన్న కూతురు బీర్ల అనిత తలకొరివి పెట్టారు.

నేడు పోలింగ్‌కు సర్వం సిద్ధం

- పోలింగ్ సిబ్బందికి సామగ్రి పంపిణీ
- డీఆర్‌సీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-దేవరకొండ

లోక్‌సభ ఎన్నికలలో భాగంగా నేడు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే పోలింగ్‌కు దేవరకొండ నియోజకవర్గం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన లోక్‌సభ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్‌లో పోలింగ్ నిర్వహణ కోసం ఎన్నికల సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 2,62,480 ఓటర్ల గాను 1,31,838 పురుషులు, 1,30,624 మహిళలు, మరో 18 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. వీరంతా ఓటు వినియోగించు కునేందుకు నియోజకవర్గంలో328 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణకు పిఓ, ఏపీఓ, ఓపీఓలు 1576 మంది సిబ్బందిని ఏర్పాటు చేశారు. 32 రూట్లలో ఈవీఎంలను, సిబ్బందిని ఆర్టీసీ బస్సులు, మినీ బస్సులలో తరలించారు. పార్లమెంటు ఎన్నికల ఈవీఎంలు సామగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎన్నికల సిబ్బందికి, ఓటర్లకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు, స్పెషల్ కలెక్టర్, పార్లమెంటు డిప్యూటీ ఆర్ ఓ ఎన్. నటరాజన్, ఆర్డీఓ శ్రీరాములు, జిల్లా హౌసింగ్ సిడి ఇన్చార్జి డిటిడిఓ రాజకుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, డీఎస్పీ గిరిబాబు, పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రం దగ్గర ఉండి పర్యవేక్షించారు.